# గెలుపు

-డి. శ్రీధర్



ఆ.. ఉదయం ఆకాశం మబ్బులేసిసన్నటి చినుకుల్ని రాలుస్తోంది.

ఆ ఉదయం ఆఫీసుల క్కూడా సెలవు. గాలిపిచ్చి వాడి చెయ్యిలా ఉండి ఉండి విసురుతోంది.

వర్షంచేత సెలవువల్ల పవన్... గదిలోనే ఉండి పోయాడు. పాత వారపత్రిక పేజీలు తిప్పుతున్నాడు.

శ్రావణి సుడి గాలిలా గదిలోకొచ్చి నవ్వుతూ నిల్చుంది.

ఆమె రాగానే గదంతా వింత సువాసన గుప్పుమంది. ఆమెను తొలిసారి చూసి ఎంతకాలం అయిందో అతడికి గుర్తులేదు. కాని ఆమెని చూసిన ప్రతిసారీ భయపడి కంగారుపడటం మాత్రం గుర్తుంది.

"మీరా ఏవిటిలా వచ్చారు?" అంటూ లేచి నిలబడే ప్రయత్నం చేయబోయాడు.

కొద్ది క్షణాలక్రితమే స్నానం చేశాడు. ఇస్త్రీలుంగీ కట్టాడు కానీ బనీను తొడుక్కోవాలను కూంటునే మర్చిపోయాడు.

శ్రావణిని చూసి గుర్తుకొచ్చిన మొదటి విషయం అదే! పవన్ ఎర్రటి మనిషి పొడగరి కాకపోవటం చేత ఛాతీ విశాలంగా కనిపిస్తోంది.

ఎర్రగుండెలపైన నల్లటి వెంట్రుకలు నాచుమొక్కల్లా విస్తరించి ఉంటాయి.

ఒళ్ళు కండలు తిరిగి ఉంటుంది. చేతులు ఉక్కు స్తంభా ల్లాగ బలంగా ఉంటాయి! అంత అమాయకుడికి అంతటి బలమైన మొరటు శరీరం విచిత్రంగా అనిపిస్తుంది.

డబ్బు విలువ తెలీనివాడి దగ్గర కోట్లు మూలుగుతున్నట్లు, సరిగ్గా అతన్నీ అతడి ఒంటినీ, వయసునీ చూసిన శ్రావణి అచ్చంగా అలాగే...

అనుకుని అతనివంక తేరిపార చూస్తోంది. పవన్ సిగ్గుపడ్డాడు. వంటిపైన కప్పుకో టానికేం లేక ఇబ్బందిగా కళ్ళతోనే గదంతా వెతుకు తున్నాడు.

శ్రావణి దగ్గరకొచ్చి అతనిపక్కనే భుజాలనానుకుంటూ కూర్చుంది. 'వర్షం పెద్దదయింది. దూరంలో ఆకాశం ఒక్కసారి ఉరిమింది. "మమ్మీ డాడీ ఎవరింట్లోనో ఫంక్షనుంటే వెళ్ళారు. ఒక్కదానికీ బోరనిపించి, ఇలా వచ్చాను." అంది తన రాకకి కారణం చెబుతున్నట్లు...





పవన్ లేచాడు. వెళ్ళి అద్దం దగ్గర తల దువ్వుకోసాగాడు. "ఆఫీసుకి సెలవా?" అంది.

"అవును" తలదువ్వుకోవటం పూర్తిచేసి బనీనుకోసం గాలిస్తున్నాడు

"అబ్బ ఇవాళ ఏమిటోగా ఉంది" ఒళ్ళు విరుచుకుంటూ అంది "అవునవును నాకూ అలానే ఉంది" అనేశాడు? శ్రావణి చివుక్కునలేచి నిలబడింది. ఏమిటి మీకూ అలానే ఉందా? అఫ్‌కోర్స్ అదంతే అంది ఖండితంగా. శ్రావణి నిల్చున్న స్థలంనించి కదిలి ముందుకొచ్చింది.

అతడి చేతిలోఉన్న బనీనునిలాగి దూరంగా గిరాటేసింది. ఆ పైన చటుక్కున అతడి గుండెలపై వాలిపోయింది. అతడు జరిగింది తెల్సుకోవటానికి రెండే రెండు క్షణాలు పట్టింది.

తనకావుద్దేశ్యం లేకపోయినా తన ఒళ్ళు అదోలా కావడం విచిత్రం అనిపించింది. మొదటి ఆడస్పర్శ!

బుసకొడుతున్న వయసు. శరీరం కావాలం టోంది మనసు తొందరపడొద్దని పదే పదే చెబుతోంది. నిగ్రహించుకోవటం కష్టంగా ఉంది అతడికి.

ఒకే ఒక క్షణం ఆలోచించేడు. ఏదయినా కావాలనుకుని కలలుకని కష్టపడి సాధించిన రుచివేరు.

అనుకోకుండా అయాచితంగా అనాలోచితంగా వచ్చిపడ్డ రుచివేరు. పదార్థం ఒక్కటే కావచ్చు కాని రుచుల్లో తేడా ఉంటుంది.

మొదటిదాంట్లో తృప్తి నాదిఅన్న నిండుదనం ఉంటాయి. రెండోదాంట్లో భయం.

భయం ఉన్నచోట ఇంకోమనిషికి సమయం వస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది. తనక్కావల్సింది తృప్తి, భయం కాదు. నాది అనే నిండుదనం కావాలి. అర్హత లేకుండా అనుభ వించటం తప్పు.

మరుక్షణంలో - పవన్ శ్రావణ్ని బలంగా వెనక్కితోశాడు. ఇప్పుడతడిలో సంకోచం లేదు. సందిగ్ధం లేదు. అయ్యో అనుకునేందుకు నిస్పృహలేదు.

శ్రావణి మంచంమీద వెల్లకిలా పడింది. పమిట చెదిరింది జుట్టు మొహాన పడుతోంది. అలాగే పడుకుని అతణ్ణి పరీక్షగా చూస్తోంది.

పవన్ బనీనుని తిరిగి వెతికి తెచ్చుకున్నాడు. వొంటికి తొడుక్కున్నాడు. తలని తిరిగి దువ్వుకున్నాడు. మొహానికి పట్టిన చిరు చెమటల్ని తుడుచుకున్నాడు.

వెనక్కి తిరిగి ఆమెవైపుగా చూశాడు. ఆమె అలాగే పడుకుంది. పమిటని సర్దుకోలేదు జుట్టును సరిచేసుకోలేదు. అక్కణ్ణించి లేచి నిలబడాలన్న ప్రయత్నం చెయ్యలేదు. అతడివంక తదేకంగా చూస్తోంది. ఆ చూపుల్లో ఆమెకర్థంగాని విషయమేదో స్పష్టంగా కనిపిస్తోంది.



## కంప్యూటర్

"ఈరోజు మనింట్లో ఏంవంటచెయ్యాలని కంప్యూటర్ ని అడిగాను?" కంప్యూటర్ మెకానిక్ సురేష్ భార్యతో చెప్పాడు.

"ఏం చెప్పింది మీ కంప్యూటర్?" అని భార్య అడిగింది.

"పంచదార పులుసు, మిరపకాయచారు, యాపిల్ హల్వా, మామిడికాయ వేపుడు చెయ్యమంది!" చెప్పాడు సురేష్.

-బి.సుజన్‌రాజా
ఇ.నం.3-8-17, రేచర్లపేట,
కాకినాడ - 533 003.

ఇంత కాలం తను ఎరిగిన కుర్రకారు ప్రపంచానికి భిన్నమైన కుర్రాడు, కాలేజీలోను బయటకూడా కుర్రాళ్ళు తనవంక తనవంటివంక ఆత్రంగా ఆశగా చూస్తారన్న సంగతి తెల్సు. అసలదే తనకి గర్వంగా ఉండేది. వీళ్ళైతే ఏదో నెపంతో తాకాలని మాట కలపాలని ప్రయత్నించటం తెల్సు. కాని ఇతగాడు అందుకు విరుద్ధంగా తనకి తాను ఆహ్వానించి అనందించమంటే నిరాకరించి దూరంగా అలానిల్చుండి పోయేడేం?

రుచీపచీ తెలియని చప్పిడి కుర్రాడా? తప్పు ఒప్పులని ప్రతి విషయాన్నీ తూకంకట్టే బాపతా? పెళ్ళి కాకుండానే అది మంచిది కాదనుకునే పాతకాలం మనిషా? 'ఏవిటలా చూస్తున్నావ్?' అనే అతడి ప్రశ్నతో ఈ లోకంలో కొచ్చింది శ్రావణి

అప్పుడు తన పమిటన సరిచేసుకుంది. జుట్టుని వెనక్కి తోసుకుంది. మంచంపైనించి లేచి నిలబడింది.

"ఎందుకిలా చేశావ్?" అంది. ఇప్పుడు వారిద్దరు ఏక వచనంలోనే సంభాషించు కుంటున్నారు. అర్థం లేని గౌరవపదాల్లేవు?

"ఏం చేశాను?" గోడకానుకుని నిల్చున్నాడు?

"అదే నేను అందంగా లేనా?"

"ఉన్నావ్" "సెక్సీగాలేనా?"

"ఉన్నావ్." "మరెందుకు వెనకాడేవు?"

"అందము సెక్సేకాదు మనిషిక్కావలసింది ఇంకా ఉన్నాయ్!" "ఏమిటవి."

నాది అనే హక్కులేని చోట చనువు తీసుకోవటం నాకిష్టం ఉండదు. "డాడీకి మనిద్దరికీ పెళ్ళి చెయ్యాలన్న ఉద్దేశం ఉన్నట్లు, నేగమనించాను."

పవన్ చిన్నగా పచార్లు చేస్తూ కాని నాకాఉద్దేశ్యం లేదు. అందుకే నీవందించిన దాన్ని నిరాకరించేను నేనొక పిల్లని ప్రేమించాను" అన్నాడు.

"ఎవరూ మీ ఓనర్ కూతు రేనా?"

"అవును అ అమ్మాయీ నేనూ పెళ్ళి చేసుకోవాలని అనుకున్నాం. నిన్ను మోసం చేయటం ఇష్టంలేక చెప్పేస్తున్నా?"

శ్రావణి దెబ్బతిన్న పక్షిలా ఉంది తొందరపడ్డందుకు పశ్చాత్తాపంగా భంగపడ్డందుకు బాధగా ఉంది. కాని అంతరాంతరాల్లో... అంతడంటే ఇది వరకులేని గౌరవం.

"అసలు నేనంటే ఇష్టమేనా ఒక్కమాటా చెప్పు చాలు." ఆ మాటలో ఏదో భేలతనం బోర్లాపడ్డ మీసాలకి మట్టి అంటుకోలేదని తృప్తిపడే అహంభావం.

"ఇష్టంవేరు ప్రేమ వేరు. అనేక మందిని ఇష్టపడొచ్చు కాని ఒక్కళ్ళనే ప్రేమించేది. నువ్వంటే ఇష్టంఉందో లేదో చెప్పలేనుకాని అసహ్యం మాత్రం లేదు."

శ్రావణి అలాగే నిల్చుంది అతడివైపు తీక్షణంగా చూస్తూ. "తనకు తానుగా మనస్సుపడి వచ్చిన దాన్ని నిరాకరించిన మొగాళ్ళ గురించి ఆడది ఏమనుకుంటుందో తెలుసా? వాజమ్మనీ చేతకానివెధవని, పిరికిపందనీ, పచ్చిగా చెప్పాలంటే పనికిరాని వాడనీ".

"ఆక్షణంలో అలాగే అనిపిస్తుంది. కాని జీవితం ఆ క్షణంతో ముగియదు. ఇంకా చాలా జీవితం ఉంటుంది. అది ముగిసేలోగా ఆ అభిప్రాయం తప్పని తెలిసొచ్చే క్షణం కూడా వస్తుంది" అన్నాడు.

శ్రావణి అక్కణ్ణించి కదలి గుమ్మం దాకా వెళ్ళింది. ఏదోగుర్తుకొచ్చినట్లు ఆగింది. తలని మాత్రం వెనక్కితిప్పి, "మొట్టమొదటగా నిన్ను చూసినప్పుడు విచిత్రమైన మనిషి అనుకున్నా. నీ అమాయకత్వం పిరికి తనం చూశాక ఆట పట్టించాలనుకున్నా. నేను సినిమాలకీ, షికార్లకి పిల్చినప్పుడు ఇష్టంలేకపోయినా మొహమాటానికి నా సంతోషం కోసం వచ్చినప్పట్నించీ మంచి ఫ్రెండువనుకున్నాను. కాని ఈ రోజు ఇలా ప్రవర్తించడానికి కారణం నీమీద ప్రేమకాదు. నీ ప్రేమ ఎలాంటిదో చూడాలని నీకో ఓ చిన్న పరీక్ష పెట్టాను. చివరికి గెలుపు నీదే. గుడ్ బై..." అని మెట్లుదిగి వెళ్ళబోతూ ఉంటే ఆమె వైపే చూస్తూ ఉండి పోయాడు పవన్!...

డి. శ్రీధర్
డి. కొండాపురం
రాయదుర్గం (తా)
అనంతపురం (జి) 515865

★